RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 17 ఆదివారం సంపుటి : 28 సంచిక : 273

ఆక్రమణల తొలగింపు తో **కందుల కు** పెరిగిన క్రేజ్...!

# అక్రమార్కుల పాలిట విక్రమార్కుడు...!



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)మార్కాపురం పట్టణంలో చాలా సంవత్సరాల తరువాత రోడ్ల విస్తరణ కార్యక్రమం ఎటువంటి అడ్డంకి లేకుండా చేపట్టారు. దశాబ్దాల క్రితం ఎప్పుడో రోడ్డు కు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి చేతులు దులుపుకున్నారు. ఆ తర్వాత ప్రస్తుతం కాలువలు హద్దుగా రోడ్డుకు అటు ఇటు ఆక్రమణలు ఎలా ఉన్నా,ఎవరివి ఉన్నా తరతమ బేధాలు లేకుండా కూల్చివేశారు. దీంతో మార్కాపురం పట్టణంలో విశాలమైన రోడ్లు దర్శనమిచ్చాయి. ఆక్రమణల తొలగింపులో ఎవరు ఏమనుకున్నా, ఎవరు ఏమన్నా, ఏమాత్రం అదరక బెదరక, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముందుకు దూసుకు వెళ్లారు. అధికారులకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో వాళ్లు కాలువలే హద్దుగా 2లో









## అక్రమార్కుల పాలిట విక్రమార్కుడు ...!

### మొదటి పేజి తరువాయి

చెలరేగిపోయి మార్కాపురం కి కొత్త రూపునిచ్చారు. రోడ్ల విస్తరణలో ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుట్టడం, విజయవంతంగా ముగించడంలో అధికారులు కష్టపడి పనిచేసినా, దాని వెనుక సూత్రధారి, పాత్రధారి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఈ విషయం లో ప్రజల్లో ఒక్కసారిగా ఆయనకు క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. షాపులు పోయిన వ్యాపారస్తులు బాదపడ్డారే కానీ, సామాన్య ప్రజానీకం వాహనచోదకులు మాత్రం అబ్బురపడ్డారు, ఆనందపడ్డారు, అభినందించారు. అక్రమార్కుల పాలిట విక్రమార్కుడు కందుల నారాయణరెడ్డి అంటూ వ్యాఖ్యానాలు చేశారు. నిజానికి చాలా సంవత్సరాల నుండి మార్కాపురం పట్టణం ఇరుకైన రోడ్లతో, పెరిగిన జనాభాతో ఇబ్బంది పడుతోంది. తరచుగా ట్రాఫిక్ జామ్ కావడం, ఇది మార్కాపురానికి మామూలే అనుకుంటూ సర్దుకుపోవడం షరా మామూలే అయింది. ఏ రాజకీయ నాయకుడు కూడా ఆక్రమణల తొలగింపు అంటే రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవంతులను తొలగించడం, బంకులు తీసేయడం వంటి చర్యలకు పూనుకోలేదు. ధైర్యం చేయలేదు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలిచిన కందుల నారాయణరెడ్డి ఈ విషయంలో ఒక్కఅడుగు కూడా వెనక్కి వేయ లేదు. నిఖార్సుగా, మొండిగా కాలువలే హద్దుగా దూకుడు పెంచి ఆక్రమణల తొలగింపుకు అధికారులకు సర్వ అధికారులు ఇచ్చారు. అంతే విశాలమైన రహదారి ఒక్కసారిగా కళ్ళముందు కనిపించింది. ముఖ్యంగా కంభం రోడ్డులో చాలా సంవత్సరాల తర్వాత జెడ్పీ బాలికల పాఠశాల ప్రహరీ గోడ బయటి ప్రపంచాన్ని చూసింది. అలాగే అయ్యప్ప స్వామి గుడివెనకున్న దుకాణాలు, పూల కొట్లు, దానికి ముందునే పళ్ళ బండ్లు ఇలా 15 అడుగుల మేర ఆక్రమాలకు గురైన ప్రదేశం ఒక్కసారిగా బయట ప్రపంచానికి దర్శనమిచ్చింది. ఇలా ఒకటేంటి ఎన్నో, మరెన్నో జరుగుతాయి అనుకోలేనివి..జరగవచ్చు అని ఊహించలేనివి.. జరిపి చూపించాయి. అందుకే ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి ఈ విషయంలో జనం వందకు వంద ఓట్లు వేసినట్టే.. ఆక్రమణల తొలగింపులో ఆయన చూపించిన ధైర్యం, ఆయన చూపించిన తెగువ, సామాన్య ప్రజానీకానికి కనెక్ట్ అయిందనే చెప్పొచ్చు. రాజకీయాలు ఎన్నైనా ఉండొచ్చు, రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు.. కక్ష సాధింపులు ఉండొచ్చు.. ఉండకపోవచ్చు.. మొత్తం మీద రోడ్డు విస్తరణ అనే ఒక మహా యజ్ఞం ముందుకు సాగింది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ విజయంలో కందుల ది అనిర్వచనీయమైన, అద్భుతమైన పాత్ర. అందుకే ఆయన అక్రమార్కుల పాలిట విక్రమార్కుడు అయ్యారు.

ఇది జనంమాట, జనం నోటి నుంచి వస్తున్న మాట.

## విద్యార్థులు అవకాశాలు అంది పుచ్చుకుని ప్రగతి పథంలో నడవాలి





### - బంగారు బాల్యం వారోత్సవాల లో సబ్ కలెక్టర్ త్రివినాగ్

అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 16): విద్యార్థులు అవకాశాలు అంది పుచ్చుకుని ప్రగతి పథంలో నడవాలి అని ఇందుకోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహించిన బంగారు బాల్యం వారోత్సవాల లో సబ్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక పరిస్థితుల వల్ల నైతే నేమి, తల్లిదండ్రుల పేదరికం, విద్య లేకపోవడం, పిల్లలపై నిరాదరణ, బాల్య వివాహాలు వంటి విపరీత పరిస్థితుల్లో బాల బాలికలను విద్యావంతులను చేసేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. అనేక రకాల సంక్షేమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లను చక్కగా నిర్వహించేలా కృషి చేస్తూనే, ఇంకో పక్క వారి లో చైతన్య భావాలు వికసించేట్లు అనేక కార్యక్రమాలు నడుపుతున్నట్లు ఆయన వివరించారు. వాటిని చక్కగా వినియోగించుకుని ప్రగతి పథంలో నడవాలని త్రివినాగ్ ఆకాంక్షించారు. బాల్యం, బాలల హక్కులు, బాల్యం విలువను తెలియజేస్తూ చైతన్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలను సమ్మిళితం చేసి ఆ ఫలాలు, నిరాదరణకు గురైన బాల బాలికలకు అందించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు చేస్తున్న కృషిని మనతో పంచుకోవడానికి, పిల్లలలో ఆ బీజాలు నాటడానికి ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి బి. శామ్యూల్ జాన్ మాట్లాడుతూ, విద్యావంతమైన, ఆరోగ్యకరమైన, బాల్య వివాహ రహితమైన, బాల కార్మిక రహితమైన ప్రకాశం జిల్లా ఆవిష్కృతమయ్యేలా బంగారు బాల్యం వారోత్సవాల సందర్భంగా మనం అందరం ప్రతిన పూనాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల భద్రత, లింగ వివక్ష లేని ప్రకాశం అనే అంశాలలో వ్యాసరచన పోటీలు,బాలల స్నేహ పూరిత గ్రామాలు, అనే అంశంలో చిత్రలేఖనం పోటీలు, బాల కార్మికులు అక్రమ రవాణా లేని ప్రకాశం అనే అంశం పై వక్తృత్వ పోటీలు నిర్వహించడంతో పాటు విజేతలయిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.సంస్థాగత నిర్మాణ లక్షణాలను అంది పుచ్చుకుని, నిర్మాణాత్మక కృషితో విద్యార్థుల భావి భవిష్యత్తు కు పునాది వేస్తూ, ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వం సమకూర్చే నాణ్యమైన వసతులను, విద్యను వారికి అందించి ఉత్తమ విద్యార్థి సమాజాన్ని సృష్టించవలసిన ఆవశ్యకత ప్రతీ ఉపాధ్యాయుడి పై ఉందని మున్సిపల్ కమీషనర్ పి.వి.యస్ నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి.. మార్కాపురం, మండల విద్యాశాఖ అధికారులు రాందాస్ నాయక్, తుంబేటి శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ,శ్యామ్ శుభాకర్, వీరారెడ్డి ,ప్రభాకర్ రెడ్డి. జి.యల్. రమేష్.. కాళంరాజు వేణుగోపాల్, సక్కు నాయక్, కొండయ్య ,విజయ భారతి. తదితరులు పాల్గొన్నారు

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి



### - నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం ( నవంబర్ 16): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు ఎరిక్షన్ బాబు దిశానిర్దేశం చేశారు.నియోజక వర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి సభ్యత్వాన్ని నమోదు చేసుకునేలా చూడాలని, సభ్యత్వం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త విధిగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కలేనా?





అగ్ని న్యూస్,యర్రగొండపాలెం,(నవంబర్ 16): అభివృద్ధికి ఆమడ దూరం లో వుంది.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న రీతిలో సతమతం అవుతుంది..... నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం జరగకపోవడం శోచనీయం. గతంలో ఆగమేఘాల మీద ఆర్టీసీ బస్టాండ్ ను ఏర్పాటు చేశారు. నాటి రెవెన్యూ ఉద్యోగులు, పశు వైద్యశాల గా ఉన్న ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్ కోసం చర్యలు చేపట్టారు. ఆ ప్రాంతంలో ఉన్న వ్యాపారులను తొలగించి, బస్టాండ్ ఏర్పాటు చేశారు. సంవత్సరాలు గడుస్తున్నా అక్కడ శాశ్వత కార్యక్రమాలు చేపట్టక పోవడం విశేషం. కనీసం గుంతలను పూడ్చని దుస్థితి. వర్షం పడితే ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు వాగుల్లా కనిపిస్తాయి. ఎండకు, వానకు ఇబ్బందులు పడడం గమనించిన పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ నిధులతో షెడ్డు ఏర్పాటు చేశారు. పలుమార్లు గుంతలు పూడ్పించినా ప్రయోజనం అంతంతమాత్రమే. బస్టాండ్ కు శాశ్వత కార్యాలయం లేకపోవడం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో ప్రయాణికులు సైతం పాత పద్ధతిలోనే వినుకొండ రోడ్డు,పుల్లలచెరువు రోడ్డు, ఎర్రగొండపాలెం పాత ప్రదేశాల లో నిలబడి ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. నాటి నాయకులు కోటి పాతిక లక్షల శాశ్వత ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు. కానీ అది పూర్తి కాకముందే కనుమరుగు కావడం తెలిసిందే. అసలు బస్టాండ్ నిర్మాణం జరుగుతుందా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ నిధులతో నిర్మించిన రేకుల షెడ్డు, ఆర్టీసీ బస్టాండ్ శాశ్వత కార్యాలయంగా మారింది. మరి కూటమి ప్రభుత్వం అయినా శాశ్వత ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపడుతుందా? లేదా వేచి చూడాలి.



## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణీ

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(నవంబర్ 16): ప్రెస్ క్లబ్ అసోషియెషన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం పురష్కరించుకొని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రెస్ క్లబ్ అసోషియేషన్ విలేఖరులు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారితో కలిసి సహోఫంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు కాకర్ల కోటయ్య, ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, గౌరవ అధ్యక్షులు వి ప్రకాష్, ఎం వెంకట నాయుడు, కృపాదానం, బొర్రా రెడ్డి, షమీవుల్లా, నాసరయ్య, రాము, ప్రెస్ క్లబ్ మీడియా ఇంచార్జ్ ఉప్పలపాటి రమేష్, స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# 1200 గ్రాముల గంజాయి స్వాధీనం

## - అదుపులో ముగ్గురు వ్యక్తులు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (నవంబర్ 16): పట్టణంలో గంజాయి సేవించి అమ్మకాలు కొనసాగిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 1200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చౌడయ్య తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని వినుకొండ రోడ్డులో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారంతో దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ఒక పొలం వద్ద ముగ్గురు యువకులు గంజాయి పొట్లాలు కడుతుండగా సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. వారిని మార్కాపురం కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు. గంజాయి సేవించినా, అమ్మకాలు కొనసాగించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎక్కడైనా గంజాయి ఆనవాలు కనపడితే తెలియజేయాలని, వారి వివరాలు గోప్యం గా ఉంచుతామని ఎస్సై తెలియజేశారు.

## పత్రికా దినోత్సవం సందర్భంగా వైద్యశాల లో పండ్లు బ్రెడ్ల పంపిణీ



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (నవంబర్ 16): జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టు లు, గర్భిణీలకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. పట్టణంలో ఏరియా వైద్యశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యశాల లో చికిత్స పొందుతున్న గర్భిణీలకు అవసరమైన పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశామని జర్నలిస్టు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కృష్ణారెడ్డి, అనిల్ తో పాటు పత్రికా ప్రతినిధులు ఎస్.కె నూరుద్దీన్, బాషా, శంకర్ బాలసుబ్రమణ్యం, ఏసోబు, కోటి, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను పరిశీలించిన... స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ లక్ష్మి



అగ్ని న్యూస్ పెద్దారవీడు(నవంబర్ 16): మండలం లోని బి.చేర్లో పల్లె గ్రామంలో ఇటీవల గ్రామ సభలో మంజూరైన సిసి రోడ్ లు, కట్టెల షెడ్ పనులు ప్రారంభించారు. ఈ పనులను మండల స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ లక్ష్మి, ఎంపీడీవో జాన్ సుందరం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పనులలో నాణ్యత ఉండాలని సూచించారు..వారితో పాటు గ్రామ సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి, ఉపాధి హామీ టిఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


జన్మదిన శుభాకాంక్షలు
నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతిక్షణం
పరితపించే అవిశ్రాంత యోధుడు,
వెలుగొండ ప్రాజెక్టు, మార్కాపురం
జిల్లా సాధకులు,
శ్రీ కందుల నారాయణరెడ్డి గారు
శాసనసభ్యులు, మార్కాపురం
మాకు అత్యంత ఆప్తులు
శ్రీ కందుల నారాయణరెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ
టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మార్కాపురం


అభివృద్ధి ప్రధాత
కందుల అన్న అంటే నేనున్నా నంటు
ఆదుకునే ప్రజా నేత
మార్కాపురం శాసనసభ్యుడు
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ నాలి కొండయ్య యాదవ్
33 వ బ్లాక్ కౌన్సిలర్, మార్కాపురం


NOV 17
నిరంతర పోరాట యోధుడు, సమస్యలపై గళమెత్తే జననేత
మార్కాపురం శాసనసభ్యుడు
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ జవ్వాజి రామాంజుల రెడ్డి
మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు



అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా
ముందుకు సాగుతున్న ప్రియతమ నేత,
నిగర్వి, నిష్కపటి, ప్రజా నాయకుడు
మార్కాపురం శాసనసభ్యుడు
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ మట్టం వెంకటేశ్వర్లు
సర్పంచ్, కొత్తపల్లి, మార్కాపురం మం.
రాష్ట్ర ఉప్పర & సగర బిసి సంఘం నాయకులు,
మార్కాపురం




అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా
ముందుకు సాగుతున్న నా మిత్రుడు,
ప్రియతమ నేత,
మార్కాపురం శాసనసభ్యుడు
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ వెన్నా రాజశేఖర్ రెడ్డి
ఆడిటర్ – మార్కాపురం




పట్టణ అభివృద్ధి లక్ష్యంగా
ముందుకు సాగుతున్న
ప్రియతమ నేత,
మార్కాపురం శాసనసభ్యుడు
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
KNR
శ్రీ ఒంటెద్దు చిన్న రంగా రెడ్డి
డీలర్, టిడిపి నాయకులు,
గొట్టిపడియ గ్రామం, మార్కాపురం మండలం




NOV 17
నిగర్వి, నిష్కపటి, ప్రజా నాయకుడు
మార్కాపురం శాసనసభ్యుడు
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday to YOU!
KNR ANNA
పఠాన్ హుస్సేన్ ఖాన్
టిడిపి మైనార్టీ సెల్ నాయకులు, మార్కాపురం

# పోసాని కృష్ణమురళి పై పోలీస్ స్టేషన్ లో కూటమి నాయకుల పిర్యాదు







అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 16): సినీ నటుడు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పోసాని కృష్ణమురళి పై కూటమి నాయకులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పట్టణ ఎస్ఐ లు సైదు బాబు, రాజమోహన్ రెడ్డి లకు ఈ మేరకు పిర్యాదు చేశారు. పోసాని కృష్ణ మురళి స్థాయి మరచి ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు మీద, మంత్రి నారా లోకేష్ మీద, టీటీడీ చైర్మన్ విఆర్ నాయుడు మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల పోసాని కృష్ణమురళి మీద కేసు పెట్టి గట్టి చర్య తీసుకోవాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ నాయకుడు కనిగిరి బాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ మౌలాలి,టీడీపీ రాష్ట్ర మైనారిటీ నాయకుడు పఠాన్ ఇబ్రహీం, జిల్లా తెలుగు యువత నాయకుడు దొడ్డా రవి, టీడీపీ నాయకుడు మేడిగ రంగస్వామి, టీడీపీ నాయకుడు పి.మల్లికార్జున శర్మ, జనసేన జిల్లా నాయకుడు సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 16): జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం జరిగిన విలేఖరుల సమావేశం లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఇటీవల గత దశాబ్ద కాలంలో జర్నలిస్టుల పై అక్రమ కేసులు, మీడియాపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని, ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో  పెద్ద సంఖ్యలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందలేదని, దీంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఎన్డీఏ నూతన కూటమి ప్రభుత్వమైనా  ఏటువంటి  ఆంక్షలు లేకుండా జిల్లాలోని జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని, అలాగే నివాస స్థలాలు కూడా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక బ్రాంచ్ మేనేజర్,యూనియన్ సీనియర్ నాయకులు మూల అల్లూరి రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి, మాజీ కార్యదర్శి జిఎల్ నరసింహారావు, ఏపీయుడబ్లూజే జిల్లా కోశాధికారి డి. బాబి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె అన్ను, ప్రెస్ క్లబ్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ఎస్ కె.మహబూబ్ సుభాని, సహాయ కార్యదర్శి బి.సురేష్, యూనియన్ నాయకులు టి.నారాయణ రెడ్డి , వేసపోగు రాజు, వై.సుబ్బారావు, మల్లిఖార్జున రావు,ఎస్ కె.కరీం, ఎస్ కె మస్తాన్, సుబ్రమణ్యం, అదినారాయణ, ఎస్ కె.షౌకత్, డాక్టర్లు రాంబాబు, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్ష దారులకు అన్నదానం ప్రారంభం

## - ప్రారంభించిన ఇమ్మడి, వక్కలగడ్డ







అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 16): స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం లో అయ్యప్ప దీక్ష తీసుకున్న వారికి శనివారం నుంచి అన్నదానం ప్రారంభం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున లు ప్రారంభించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు తాడువాయి మల్లికార్జున, కార్యదర్శి పరుచూరి కృష్ణయ్య, కోశాధికారి మోహన్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప దీక్ష తీసుకున్న వారికి 41రోజుల పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీప్రతినిధులు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
17 ఆదివారం , నవంబర్ 2024

# ప్రధాన రహదారి పనికి రాకుండా మారి

## - రుధిర రహదారిగా మారిన తర్లుపాడు - మార్కాపురం దారి
## - మార్జిన్ లేకపోవడంతో మృత్యువొడుతున్న ప్రాణాలు
## - యమలోకానికి దారి గా తర్లుపాడు - కలుజువ్వలపాడు రోడ్డు

అగ్ని న్యూస్, తర్లుపాడు (నవంబర్ 16):
మండల కేంద్రం తర్లుపాడు నుండి మార్కాపురం పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారి గుంతలను తలపిస్తున్నాయి. నిత్యం తర్లుపాడు, బొడిచర్ల, చెన్నారెడ్డి పల్లి, తాడివారిపల్లి, నాగేళ్లముడుపు,సీతానాగులవరం,బొందలపాడు, గంగుపల్లి, సూరెపల్లి గ్రామాలతో పాటు కంభం నుండి కూడా రోజుకు వేల సంఖ్యలో ప్రజలు ప్రయాణాన్ని సాగిస్తుంటారు. నిత్యం రద్దీ గా ఉండే రోడ్డు అవడంతో మూల మలుపుల వద్ద పెద్ద గుంతలను దాటుకుని వాహనదారులు ప్రయాణం చెయ్యాలి అంటే యమలోకానికి వెళ్లే పరిస్థితి. అంతే కాకుండా కమల స్కూల్, ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వద్ద తారు రోడ్డు పోయి మట్టిని తలపిస్తూ చిన్నపాటి వర్షం పడితే నీరు నిలబడి కిందపడి ప్రమాద బారిన పడుతున్నారు. సరైన మార్జిన్ లేకపోవడం తో ద్విచక్ర వాహన దారులు అదుపు తప్పి కింద పడి మృత్యు వొడికి చేరుతున్నారు. తర్లుపాడు నుండి కలుజువ్వలపాడు వెళ్లే దారిలో గుంతలు ఏర్పడి తర్లుపాడు మండలానికి ఓబాయిపల్లి, లక్ష్మక్కపల్లి, తుమ్మలచెరువు, జగన్నాధపురం, బుడ్డపల్లి, రాగసముద్రం, గ్రామాల ప్రజలు తర్లుపాడు రావాలంటే గుంతల రోడ్ల తో పాటు, రోడ్డు కు ఇరువైపులా చెట్లు కమ్మేసుకు రావడంతో ప్రజలు ఇబ్బందికి గురి అవుతున్నారు. తర్లుపాడు ఎస్ సి పాలెం వద్ద తారు రోడ్డు పెద్ద గొయ్యిగా మారి చిన్న వర్షం పడితే, రాకపోకలు సాగించాలి అంటే నీటిలోనే పోయే దుస్థితి నెలకొన్నది. ఇకనైనా ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి నూతన రోడ్డు వేయాలని లేదా రోడ్డు కు ప్రపోజల్ వచ్చే లోపు ప్యాచర్ లు అయిన వేసేలా చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


తర్లుపాడు ప్రాధమికఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో తారురోడ్డు గుంతలో మురుగు నీరు చేరిన వైనం



తర్లుపాడు నుండి తుమ్మలచెరువు వెళ్లే దారిలో తర్లుపాడు ఎస్ సి పాలెం వద్ద నీటి గుంతలను తలపిస్తున్న రోడ్డు


ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వద్ద మట్టి తో దర్శనం ఇస్తున్న రోడ్డు


కంకర రాళ్ల తో దర్శనమిస్తున్న తర్లుపాడు TO కలుజువ్వాలపాడు తారు రోడ్డు


సీతానాగులవరం ఎస్ సి పాలెం వద్ద తారు రోడ్డు గుంతలను తలపిస్తున్న వైనం


తర్లుపాడు నుండి మార్కాపురం మధ్యలో కమల స్కూల్ వద్ద గుంతలను తలపిస్తున్న తారు రోడ్డు


"తర్లుపాడు నుండి మార్కాపురం వెళ్ళాలి అంటే నరకయాతన పడాల్సి వస్తుంది. రోడ్డు గుంతలు గా మారి ప్రయాణం చెయ్యాలి అంటే ప్రమాదంగా ఉంది. డబల్ రోడ్డు వేయాలని కోరుతున్నాము. ఆలోపు గుంతలను పూడ్చెల చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము".

- జవ్వాజి జనార్ధన్, తర్లుపాడు

" ప్రతి రోజు జాబ్ నిమిత్తం మార్కాపురం రావాల్సి వుంది. ఈ గుంతల రోడ్డులో ప్రయాణం చేసి ప్రాణానికి హానికరంగా ఉంది. వాన పడితే నీరు ఉండటం వలన రోడ్డా, గుంతనా తెలియక కిందపడి గాయాల బారిన పడుతున్నాం. డబల్ రోడ్డు వేసి మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాము. ఈ లోపు గుంతలను పూడ్చి ప్యాచర్ లు వేయాలని కోరుతున్నాం".

- కొండెబోయిన సునీల్, తర్లుపాడు






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)